జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 31-10-2025 పేజీలు : 11

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం

కావలెను

ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్
రాజన్న సిరిసిల్ల జిల్లా : వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట
పెద్దపల్లి జిల్లా : జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

# క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలి

-సీఎం రేవంత్ రెడ్డి-తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు

-వర్ష నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి-మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

మిగతా 5లో...



# రైస్ మిల్లులో ధాన్యం వెంటనే అన్ లోడ్ చేయాలి



- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- మల్కపేట కొనుగోలు కేంద్రం తనిఖీ
- కొండాపూర్ లో లెవెల్ కల్వర్టుకు మరమ్మత్తు చేయాలి
- వెంకట్రావుపేట చెరువు పరిశీలన

మిగతా 9లో...

# అకాల వర్షం.. అపార నష్టం



- భారీ వర్షానికి సెంటర్లలో తడిచిన ధాన్యం
- నీటిపాలైన వరి పంట పొలాలు
- తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్





కరీంనగర్ బ్యూరో అక్టోబర్ 30(ప్రజా జ్యోతి) : ఆరుగాలం కష్టపడిన పంట కాస్త వర్షార్పణం అవ్వడం చూసి రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.గత రెండు రోజులుగా మెంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి అన్నదాతలను అతలాకుతలం చేసింది.గత పక్షం రోజుల నుండి రైతన్నలు వరి పంటను కోసి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల సెంటర్కు తరలించి అరబోశారు.గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి ఆరబోసిన వరి ధాన్యం కుప్పల కిందికి నీరు వచ్చి తడిచి ముద్దయ్యాయి.

లోపలి పేజిల్లో..

## హరీష్ రావును పరామర్శించిన జూపల్లి, ఆరెపల్లి



**మానకొండూర్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)** :బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందగా హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో గురువారం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హరీష్ రావును పరామర్శించే ప్రగాఢ సానుభూతి తెలిపారు. సత్యనారాయణ రావు మృత్తికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**అకాల వర్షానికి నష్టపోయిన పంటల పరిశీలన**

**కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**





**చొప్పదండి, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ జిన్నింగ్ మిల్లులో సి సి ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం ప్రారంభించారు. అనంతరం రుక్మాపూర్ గ్రామం లో బుధవారం కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో ఫోన్లో మాట్లాడి క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనావేసి నివేదిక అందించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొంటామని, ఎవరు అధైర్య పడాల్సిన పని లేదన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ,షాది ముభరక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై 26 మంది లబ్దిదారులకు రు. 26,03,016 విలువ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పురం రాజేశం, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, తాహసిల్దార్ నవీన్ కుమార్, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, మండల కాంగ్రెస్ నాయకులు రంగన్న, శ్రీనివాస్, తోడేటి డేవిడ్, మచ్చ రమేష్, గుర్రం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎంగా పదోన్నతి పొందిన వెంకటరమణకు ఎంవీటీసీ అధికారుల సత్కారం



**రామగిరి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)** :ఆర్ అండ్ డీ విభాగానికి జనరల్ మేనేజర్గా పదోన్నతి పొంది బదిలీ అవుతున్న ఓసీపీ-2 ప్రాజెక్ట్ అధికారి చిట్ట.వెంకటరమణను గురువారం ఆర్జీ-3 ఎంవీటీసీ అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏంవీటీసీ మేనేజర్ సుజిత్ కుమార్ శాలువాతో సత్కరించగా, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ అనంతుల శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్లు నాగేల్లి సాంబయ్య, మార్త వీరన్న స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## వెంకట్రావుపేట గద్దె చెరువు పరిశీలించిన బిజెపి నాయకులు



**కొనరావుపేట: అక్టోబర్.30(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలోని కేశరావు చెరువు పైన ఉన్న గద్దె చెరువు పూర్తి సామర్థ్యంతో నీరు రావడం వలన తెగే ప్రమాదం ఉన్నందనీ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ పేర్కొన్నారు సిరిసిల్ల నుండి సిరికొండ వెళ్లే రహదారి మెంథా తుఫాను ప్రభావంతో రోడ్డు పూర్తిగా కొట్టుకు పోయిందని అలాగే వెంకట్రావుపేట గ్రామంలో కామిండ్ల మల్లేశం కు చెందిన వరి ధాన్యం దాదాపు 50 క్వింటాళ్లు తూము విడవడం వల్ల నీటిలో కోట్టుక పోయిందని రైతుకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కోనరావుపేట తహసిల్దార్ ను కోరారు అకాల వర్షం వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు వెంకట్రావుపేట నుండి బావుసాయిపేట వెళ్లే వంతెన తెగిపోవడం వలన మూలవాగు ఉదృతంగా ప్రవహిస్తుందడంతో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్ నాయకులు బొల్లారం తిరుపతి దుర్గం తిరుపతి చల్ల జితేందర్ రెడ్డి పొన్నం మహేష్ కదర్ల వికాస్ అన్న బోయిన అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు సీజేపై దాడిని ప్రతీ ఒక్కరూ ఖండించాలి

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం - చలో హైదరాబాద్ విజయవంతంకు పిలుపు**




**వేములవాడ, అక్టోబర్ 30, (ప్రజాజ్యోతి):** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై దాడిని ఖండిస్తూ నవంబర్ 1న తలపెట్టిన చలో హైదరాబాదును ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హైకోర్టు మాజీ జిపి, బార్ కౌన్సిల్ మెంబర్, మాదిగ లాయర్ ఫెడరేషన్ జాతీయ బృందం న్యాయవాదులు గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ కు విచ్చేసి చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని కోరడం జరిగిందని, వారి విజ్ఞప్తి మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ జిపి బైరపాక జయకర్, మాదిగ లాయర్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వి వి రత్నం, వేములవాడ న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్, గుండ రవి, నక్క దివాకర్, బొడ్డు గంగరాజు, బీమా మహేష్ బాబు, గుడిసె సుదర్శన్, పొత్తూరు మల్లేశం తదితరులున్నారు.

## సాంకేతికత వినియోగంతో పారదర్శకత,సులభతర సేవలు

**-విజిలెన్స్ నిత్య జీవితంలో భాగంగా కావాలి-విజిలెన్స్ డీజీ శిఖా గోయల్**



**గోదావరిఖని , అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):** ప్రతీ వ్యక్తి కేవలం వృత్తి జీవితంలోనే కాకుండా నిత్య జీవితంలోనూ నీతి,నిజాయతీల అత్యున్నత ప్రమాణాలను పాటించినప్పుడే అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేయడమే కాకుండా ప్రజలకు పారదర్శక సేవలు అందించడం సాధ్యమవుతుందని రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ జనరల్,ఎక్స్ అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్ అన్నారు.భారతీయ ఇతిహాసాలతో పాటు శతాబ్దాలుగా వస్తున్న వారసత్వ విలువల్లోనూ సత్య,ధర్మ మార్గంలో వెళ్లాల్సిన ఆవశ్యకతను ప్రబోధించిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు.విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.విజిలెన్స్ వారోత్సవాలను కేవలం వారం రోజులకు పరిమితం చేయకుండాప్రతిరోజుకూడానిబద్ధతతోపనిచేయాలన్నారు.నీతి,నిజాయతీ, పారదర్శకత పాటించడం వల్ల కష్టాలు మాత్రమే మిగులుతాయని,పనులు పూర్తి కావన్న అపనమ్మకాన్ని దూరం చేసుకోవాలన్నారు.ప్రతీ ఒక్కరూ ప్రతీ అంశాన్ని మానవీయ కోణంతో చూడాలన్నారు.నిజాయతీతో పనిచేయడం ద్వారా ఢిల్లీ మెట్రో రైలును సకాలంలో తక్కువ ఖర్చుతో పూర్తి చేయగలమని శ్రీధరన్ నిరూపించారని,సహకార రంగంలో పారదర్శకతను పాటించడం ద్వారా అమూల్ ద్వారా క్షీర విప్లవాన్ని సృష్టించిన కురియన్లుకూడానైతికవిలువలకుగొప్పనిదర్శనమన్నారు.నిజాయతీగాఉంటూపనులుచేయకపోవడంకూడానేరమేనన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పౌరులకు పారదర్శక సేవలు అందించడం ద్వారా అవినీతిని కట్టడి చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు.విజిలెన్స్ అంటే ప్రతీ ఒక్కరినీ నేరస్థులుగా చూడటం,నేరస్థులను పట్టుకోవడం కాదని,నేరం జరగకుండా,ఎవరూ నేరం చేయడానికి సిద్ధపడకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయడమే విజిలెన్స్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.నిజాయతీగా పనిచేసిన వారి గొప్పతనం గురించి సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందన్నారు.సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సింగరేణి 136 ఏళ్ల ప్రస్తానంలో సాధించిన విజయాలను,సింగరేణి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో చేపడుతున్న విస్తరణ ప్రణాళికలను,సింగరేణిలో మహిళా సాధికారత కోసం చేపట్టిన చర్యలను వివరించారు.ఈ సందర్భంగా శిఖా గోయల్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ,కె వెంకటేశ్వర్లు,గౌతమ్ పొట్రు,తిరుమల రావు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీ బి వెంకన్న,జీఎం(కో ఆర్డినేషన్)టి.శ్రీనివాస్,అన్ని ఏరియాల జీఎంలు,కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గంగాధర అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** **అన్నదాతలు ఆందోళనకు గురికావద్దు: చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం: ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దు: ఎమ్మెల్యే సత్యం:**గంగాధర మండలంలోని గంగాధర, మంగపేట, ఇస్లాంపూర్ గ్రామాలలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, రైతుల కోసం నీడ ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాలకు రైతుల వివరాలను నమోదు చేసుకొని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దని, సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు



రజిత శ్రీనివాస్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్ దూలం బాల గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, తాసిల్దార్ అంబటి రజిత,ఎండివో రామ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య,పడాల రాజన్న, సాగి అజయ్ రావు, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, రోమాల రమేష్, పడితపల్లి కిషన్, గుజ్జుల బాపురెడ్డి, గడ్డం అంజయ్య, కరుణాకర్, చందు, మధు,రాచమల్ల భాస్కర్,మంత్రి మహేందర్, శ్రీనివాస్, గంగాధర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ వర్షానికి.నష్టపోయిన రైతులను ఆడుకుంటాం

**-మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**కాల్వ శ్రీరాంపూర్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో తుఫాన్ వల్ల. నష్టపోయిన రైతులను. ఆదుకుంటామని. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం తోపాటు. ఇప్పలపల్లె. తదితర గ్రామాల్లో గల. వారి కొనుగోలు కేంద్రాలను. నేలమట్టమైన వారిని. ఆయన. మండల వ్యవసాయ అధికారి. నాగార్జున తో కలిసి. గురువారం రోజున. పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నష్టపరిహారంజాబితానుతయారు చేయించి. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు అందజేసి. నష్టపరిహారానికి. కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో నీలం తుఫాన్. పైలెన్ తుఫాన్ వచ్చినప్పుడు. రైతులకు నష్టపరిహారం అందించిన ఘనత ఎమ్మెల్యే విజయరమణ రావు కే దక్కిందని



అన్నారు. ఈయన వెంట. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య. ఏఎంసి వైస్ చైర్మన్ రాజమల్లు. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. వ్యవసాయ శాఖ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం.. అధైర్య పడొద్దు

**-పంట నష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా-సత్వరమే సహాయం అందేలా చూస్తాం**

**-కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్ రూరల్,అక్టోబర్ 30,ప్రజాజ్యోతి:** తుఫాను ప్రభావంతో వివిధ పంటలు దెబ్బ తినడంతో ఇబ్బందుల్లో ఉన్న రైతులకు అండగా ఉంటామని అధైర్య పడొద్దని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు.కరీంనగర్ రూరల్ మండలం నగునూర్,వల్లంపహాడు,తీగల గుట్టపల్లి గ్రామాల్లో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటతో పాటు వివిధ పంటలను గురువారం వెలిచాల రాజేందర్ రావు పరిశీలించారు.తీగల గుట్టపల్లి లో ఐకెపి కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పంట నష్టంతో ఇబ్బందుల్లో ఉన్న రైతులను ఓదార్చారు.ధైర్యం కోల్పోవద్దనీ, మీకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని భరోసా కల్పించారు. ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని పేర్కొన్నారు. పంట నష్టం వివరాలను తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయ అధికారులు పక్కాగా నష్టం వివరాలు తనకు అందించాలని



సూచించారు.తడిసిన వరి ధాన్యాన్ని ప్రతి గింజాను కొనుగోలు చేసేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ప్రత్యేకంగా మాట్లాడుతానని రాజేందర్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సత్యం,కాంగ్రెస్ నాయకులు కొలగాని అనిల్ కుమార్,అనంతల రమేష్,రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అంటరానితనం అమానుషం



**మానకొండూర్ అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** మానకొండూర్ మండలంలోని గట్టు దుద్దేనపల్లి గ్రామంలోని అంబేద్కర్ సంఘం భవనంలోగురువారం పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్ఐ ప్రీతి , పంచాయతీ కార్యదర్శి ఆనంద్, వీఆర్వో తిరుపతి, ఏఎస్ఐ జమాలోద్దీన్, మాజీ సర్పంచ్ మంద అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అంటరానితనం అమానుషం అని గ్రామంలో ప్రజలందరూ సమానమని సోదర భావంతో కలిసి ఉండాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ,బిసి ,ఓసి కులాలకు అతీతంగా భేదాభిప్రాయాలు లేకుండా ఉన్నామని, ఇక ముందు కూడా అలాగే ఉంటామని గ్రామస్తులు లిఖిత పూర్వకంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు కనకం కుమార్, మంద నాగయ్య, జన్నవరం రమేష్, కనకం సమ్మయ్య, మంద అమర్, కండె రమేష్, కనకం గౌతం, కనకం మధునయ్య ,కనకం విజయ్, కనకం నర్సయ్య, కండె సంపత్, శ్రీనివాస్ ,మంద లక్ష్మి, ఉప్పులేటి కొమురయ్య, కండె వీరస్వామి ,మంద సంపత్, కనకం బాబు ,కనకం శేఖర్, కనకం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష**

**గోదావరిఖని , అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):** రామగుండం నగర అభివృద్ధికి ప్రభుత్వం మరో రూ.50 కోట్లను మంజూరు చేసిందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండంకార్పొరేషన్ పరిధిలో 2 అభివృద్ధి పనులు చేపట్టేందుకు యూ.ఐ.డి.ఎఫ్ స్కీం కింద ప్రభుత్వం ఇటీవలే రూ.50 కోట్ల బడ్జెట్ విడుదల చేసిందని,యూ.ఐ.డి.ఎఫ్ స్కీం కింద చేపట్టిన 2 అభివృద్ధి పనులకు నేషనల్ హౌసింగ్ బ్యాంకు రూ.40 కోట్లు,రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లను విడుదల చేస్తుందని,ఈ పనులకు మార్చి 2026 నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశామని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.




# గంగాధర లో “వాక్ ఫర్ యూనిటీ” కార్యక్రమం



**గంగాధర అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** గంగాధర మండల కేంద్రంలో గురువారం ఎస్ఐ వంశీ కృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులతో... అక్టోబర్ 31 న (రేపు) సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా జాతి ఐక్యత దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా “వాక్ ఫర్ యూనిటీ” కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పోలీస్ సిబ్బంది పాఠశాల ప్రాంగణం నుంచి మధురానగర్ చౌరస్తా వరకు రెండు కిలోమీటర్ల మేర ర్యాలీ తీసారు. అనంతరం సమావేశంలో ఎస్ఐ వంశీ కృష్ణ మాట్లాడుతూ...ఉక్కు మనిషిగా పేరుగాంచిన గొప్ప దేశభక్తుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. పటేల్ ఉద్దేశాలను, ఆశయాలను పాఠశాల విద్యార్థులకు వివరించరు. బాలికలకు పాఠశాలలో ఏ సమస్య ఉన్న వెంటనే పాఠశాల ఉపాధ్యాయులతో, తల్లిదండ్రులతో లేదా నేరుగా పోలీసులకు తెలపాలని, ఇంకా ఇతర ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ దృష్టికి తీసుకురావాలని వెంటనే, పరిష్కరిస్తామని విద్యార్థులకు సూచించారు.

# సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ శిక్షకుల ఎంపిక



**రామగిరి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :** రామగుండం-3 ఏరియాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించనున్న వివిధ వృత్తి శిక్షణ కోర్సుల కోసం శిక్షకుల ఎంపిక ఇంటర్వ్యూలు గురువారం సేవా భవన్‌లో జరిగాయి. రామగుండం-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఇంటర్వ్యూలను ఎస్వోటు జీఎం ఎం.రామ్మోహన్, కమిటీ సభ్యులు ఐఈడీ డిజియం మురళికృష్ణ, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, పర్సనల్ హెడ్ బి.సుదర్శనం, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వోటుజిఎం ఎం.రామ్మోహన్ మాట్లాడుతూ, ఆర్జీ-3 ఏరియా ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల మహిళలు సహా మొత్తం 31 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని తెలిపారు. వీరిలో అనుభవం, నైపుణ్యం, అర్హతల ఆధారంగా శిక్షకులను ఎంపిక చేస్తామని చెప్పారు.

# హుజురాబాద్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా శ్రీనివాస్

**-రీకాల్ పద్ధతిలో అధ్యక్షుని తొలగింపు**



**జమ్మికుంట, అక్టోబర్30 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏరోళ్ళ రమేష్ అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బార్ అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షుడు అరుణ్ కుమార్ న్యాయనాదుల సంక్షేమానికి విరుద్ధంగా, న్యాయ వాదులను కించపరుస్తు, ఎగ్జిక్యూటివ్ బాడిమెంబర్ లను అవమాన పరుస్తూ అడ్వాకేట్ల సంక్షేమానికి విరుద్ధంగా వ్యవహరించడం ఒంటెద్దు పోకడలతో అడ్వకేట్లకు అన్యాయం చేస్తున్నందున అందరూ న్యామనాదులు ఏకగ్రీవంగా అరుణ్ కుమార్ ని అధ్యక్ష పదవి నుండి తొలగించి రీకాల్ పద్ధతిలో అతని స్థానంలో నూతాల శ్రీనివాస్ ని అధ్యక్షుడు గా ఎన్నుకుంట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసుని 30 మంది న్యాయవాదులుశాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.. బార్ అసోసియేషన్ అభివృద్ధికి తను ఎల్లవేళలా పనిచేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని తెలిపారు. ఈ సమావేశంలో అందె వెంకటేశ్వర్ రావు, బండి కళాధర్, కడార్ల సాంబమూర్తి, ఏభూషి లింగారెడ్డి, కనకం తిరుపతి, ములుగు కొండయ్య, కన్నెబోయిన అనిల్, మొలుగు సదయ్య, పొట్లపల్లి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

# సింగరేణి వైద్య కళాశాల సేవలు ప్రశంసనీయం

**-విపత్కర పరిస్థితుల్లో వైద్య విద్యార్థులు ధైర్యంగా ఉండాలి-పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష**



**గోదావరిఖని , అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):** వైద్యవృత్తిని ఎంచుకున్న విద్యార్థులు ఎలాంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.గురువారం గోదావరిఖని సింగరేణి వైద్య కళాశాలలో వైట్ కోట్ సెర్మని నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య కోర్సును ఎంపిక చేసుకుని మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలో రామగుండం సింగరేణి వైద్య కళాశాలలో మెరుగైన వసతులు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కళాశాల అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.కమిట్మెంట్ తో పని చేసే ఫ్యాకల్టీ అందుబాటులో ఉందని,ఇక్కడ విద్యార్థులకు మంచి టీచింగ్ అందుతుందన్నారు.వైద్యులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలను వైట్ కోట్ సేర్మనీ గుర్తు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.రెండున్నర సంవత్సరాలుగా చేసిన కృషి ఫలితంగా వైట్ కోట్ సర్మనీ లో పాల్గొంటున్నారని గుర్తు చేశారు. ఇక్కడ విద్యార్థులు వివిధ ప్రాంతాలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల నుంచి వచ్చిన వారు ఉన్నారని,ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృషి ఉందన్నారు.సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 4 సంవత్సరాలుగా ఉన్నతమైన సేవలు అందిస్తుందని,విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రంలోనే అత్యుత్తమ వైద్య కళాశాలగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నట్లు చెప్పారు.రానున్న 4,5 సంవత్సరాలు విద్యార్థుల జీవితంలో చాలా కీలకం కాబోతుందని,అనేక సార్లు నిరుత్సాహపడే పరిస్థితులు రావచ్చని,ఒత్తిడి పెరగవచ్చని,ఎలాంటి పరిస్థితుల్లోనూ నమ్మకం ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని,గత రెండున్నర సంవత్సరాలుగా చూపించిన ధైర్యం భవిష్యత్తులోనూ కొనసాగించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.నరేందర్,డా.లావణ్య,డా.ప్రదీప్ చంద్ర,డా.భాను లక్ష్మీ,డా.ఫరీద్,డా.అనూష,డా.రాజు,డా.శిరీష పాల్గొన్నారు.

# అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

**మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న**




**తంగళ్ళపల్లి అక్టోబర్ 30:(ప్రజా జ్యోతిః** అకాల వర్షాలకు, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 రోజులుగా కోతలు కోసి వడ్లను ఆరబెడుతుండగా,ప్రభుత్వంఇప్పటివరకుకొనుగోలు ప్రారంభించకపోవడం రైతులకు అన్యాయం అని ఆయన అన్నారు.ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటూ రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబించడం బాధాకరమని రాజన్న మండిపడ్డారు. నిన్న కురిసిన అకాల వర్షాల కారణంగా వందలాది క్వింటాళ్ల ధాన్యం నీటిలో తడిసిపోయిందని, కొంత ధాన్యం మొలకెత్తే స్థితికి చేరిందని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తడిసిన ధాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని పరిశీలించిన వారిలో మాజీ ఎంపీటీసీ కర్నె బాలయ్య, మాజీ సర్పంచ్ గొడిసెల ఎల్లయ్య, కందుకూరి రామగౌడ్, లక్ష్మారెడ్డి, తిరుపతి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన, రంగుమారిన, మద్దతు ధర ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయాలి

**మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

**గంగాధర అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):** మెంథా తుఫాన్ ప్రభావం తో బుధవారం కురిసిన అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యాని, నష్టపోయిన రైతులను గంగాధర మండలం కురిక్యాల, గట్టు భూత్కూరు గ్రామాలలో గురువారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కలిశారు. ఈ సందర్భంగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ... అకాల వర్షల కారణంగా పంట చేతికి వచ్చే సమయానికి ఇలా తుఫానుల కారణంగా రైతన్నలు నష్ట పోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం తడిసిన, రంగుమారిన, ధాన్యాన్ని మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేచినేనీ నవీన్ రావు, కంకణాల విజేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భీమన్న సేవలో హైకోర్టు జస్టిస్ నందేశ ఎస్ దేశ పాండే

**వేములవాడ, అక్టోబర్ 30, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందేశ్ ఎస్ దేశ్ పాండే గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులు, ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం అందజేసి, స్వామివారి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదంను అందజేశారు.




# క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలి

**-సీఎం రేవంత్ రెడ్డి-తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు**

**-వర్ష నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి-మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్- 30: (ప్రజా జ్యోతి ):** మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావుతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గీతే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూలి ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారి ఇంచార్జిగా పెట్టాలని, ధాన్యం కొనుగోలు చేయడం, అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవడం, ధాన్యం తరలింపు, అవసరమైతే స్థానికంగా ధాన్యం స్టోర్ చేయడం వంటి పనులు చేపట్టాలన్నారు. ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి కలెక్టర్ కు క్షేత్రస్థాయి పరిస్థితులపై రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు ప్రభుత్వానికి చాలా కీలకమని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి క్షేత్ర స్థాయిలో పని చేయాలని అన్నారు. మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న రోడ్ల వద్ద వాహనాల రాకపోకలు నిలిపి వేయాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు, వంతెనలపై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని ఆదేశించారు.తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు చేయాలని, ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పని చేయాలని అన్నారు.వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని పేర్కొన్నారు. తుఫాన్ వల్ల ప్రాణ నష్టం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని అన్నారు. డిజాస్టర్మేనేజ్మెంట్ యాక్ట్ క్రింద అవసరమైతే ఫంక్షన్ హాల్ లను వినియోగిస్తూ పంటలను స్టోర్ చేయాలని అన్నారు.ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అవసరమైన జిల్లాలకు తరలించాలని అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో కలెక్టరేట్ లలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం, ఆహారం, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూలి తుఫాన్ కారణంగా విద్యుత్ సమస్యలు రాకుండా అవసరమైన చర్యలు డిస్కం అధికారులు తీసుకోవాలని, తుఫాన్ కారణంగా దెబ్బతిన్న 33/11 కేవి సబ్ స్టేషన్, 33 కేవి, 11 కేవి లైన్లను ఇప్పటికే 75 శాతం వరకు మరమ్మత్తు చేసి సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో కలెక్టర్లు అందుబాటులో ఉన్న నిధులు వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి చీఫ్ ఇంజనీర్ వరకు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అధికంగా అందుబాటులో పెట్టాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ వల్ల అంచనాల కంటే రెట్టింపు వర్షాలు పడ్డాయని, రైతులు తీవ్రంగా నష్ట పోయారని అన్నారు. వెంటనే క్షేత్రస్థాయిలో వెళ్లి పంట నష్టం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. తడిసిన ధాన్యం ఈ రోజే వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ లో లెవల్ కల్వర్ట్ దగ్గర పోలీసు భద్రత ఏర్పాటు చేసి ప్రయాణాలు అడ్డుకోవాలని అన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. మరో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తుఫాన్ కారణంగా వచ్చిన భారీ ఆస్తి నష్టం నేపథ్యంలో ప్రజలకు అండగా నిలిచేలా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ సంబంధించి దెబ్బతిన్న రోడ్లు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మత్తులు చేసి వాహనాల రాకపోకలను వీలైనంత మేరకు పునః ప్రారంభించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్న కాల్వలు, తెగిపోయిన చెరువులు, మీడియం ప్రాజెక్టుల నష్టం అంచనాలను తయారు చేయాలని అన్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో వసతుల పరిశీలనకు ప్రత్యేక అధికారులు నియమించాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు, కాజ్వేల వద్ద అవసరమైన మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు.వీసీలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీపీఓ అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, డీఐఓ కిశోర్ కుమార్, డీఐఈఓ శ్రీనివాస్, సీపీఓ మల్లేశం ఆయా శాఖల తదితరులు పాల్గొన్నారు.



## 3న అరుణాచలం గిరి ప్రదక్షిణకు మంథని డిపో సూపర్ లగ్జరీ బస్సు

**మంథని, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా నవంబర్ 5న తమిళనాడులోని అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు మంథని డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడిపించనున్నట్లు డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్ తెలిపారు. వచ్చేనెల 3న సాయంత్రం మంథని బస్టాండ్ నుంచి బయలుదేరి కరీంనగర్, హైదరాబాద్ మీదుగా కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం 4వ తేదీన రాత్రి అరుణాచలం చేరుకుంటుందన్నారు. 5వ తేదీన సాయంత్రం అరుణాచలం బయలుదేరి 6వ తేదీన ఉదయం శ్రీ అలంపూర్ జోగులాంబ అమ్మవారి దర్శనం అనంతరం బయలుదేరి కరీంనగర్ మీదుగా మంథని చేరుకుంటుందన్నారు. చార్జి ఒక్కరికి ఫుల్ టికెట్ రూ.5040, హాఫ్ టికెట్ రూ.3790 ఉంటుందని తెలిపారు. టికెట్ బుకింగ్ కొరకు మంథని డిపో నందు గాని ఈ ఫోన్ నెంబర్లలో 9959225923 9948671514 సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకై ఇంటింటా ప్రచారం



**ముస్తాబాద్: అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి ):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ డివిజన్ లో ఇంటింటా ప్రచారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆరోగ్య వైద్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి, ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు మరియు అన్ని మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

**ముస్తాబాద్: అక్టోబర్ 30( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆవునూర్ గ్రామంలో ఎమ్మార్వో రామచంద్రం చేరుకొని పరిస్థితి పరిశీలించి సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు ,ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చి ప్రమాద స్థాయి వరకు ఉన్న నీటిని తరలించాలని ఆదేశించారు. ఎఫెక్ట్ డ్ ఏరియా లో ఉన్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. మిల్లర్లతో మాట్లాడి అన్లోడింగ్ కానీ వాహనాలను వెంటనే కాలి చేసి వరి కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్ళేలా ట్రాన్స్పోర్ట్ వాహనాలు తరలించేలా ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని మిల్లర్లను హెచ్చరించారు.



# అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**-పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా కేంద్రంలో క్రొవ్వొత్తుల ర్యాలీ**





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి ):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలాల్లో భాగంగా వారిని స్మరిస్తూ జిల్లా కేంద్రంలో గురువారం నేతన్న చౌరస్తా నుండి అంబేద్కర్ మీదుగా గాంధీ చౌరస్తా వరకు క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరవీరులకు జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణాలర్పించి పోలీసు అమరవీరులను ప్రజలు మరువద్దని,వారి త్యాగాల ఫలితమే నేడు ప్రశాంత వాతవరణం నెలకొందని,ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం అమరవీరుల సంస్మరణ వారోత్సవలు నిర్వహిస్తున్నమని అందులో భాగంగా ఈ సంవత్సరం వారిని స్మరిస్తూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, సైకిల్ ,2కె రన్, వ్యాసరచన పోటీలు,షార్ట్ ఫిలిమ్స్,ఓపెన్ హౌస్ కార్యక్రమలు నిర్వహించామన్నారు.పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ఈకార్యక్రమంలో వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్,అదనపుఎస్పీచంద్రయ్య,డీఎస్పీచంద్రశేఖర్‌రెడ్డి,సి.ఐలుకృష్ణ,మొగిలి,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి,మధుకర్, ఎస్.ఐలు,ఆర్.ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరుగాలం కష్టార్జితం “వర్షార్పణం

**- అన్నదాతకు ఎంత కష్టం ఎంత నష్టం - భారీ వర్షానికి సెంటర్లలో తడిచిన ధాన్యం**

**- నీటిపాలైన వరి పంట పొలాలు - తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్**



**రామడుగు,అక్టోబర్ 30(ప్రజా జ్యోతి) :** ఆరుగాలం కష్టపడిన పంట కాస్త వర్షార్పణం అవ్వడం చూసి రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.గత రెండు రోజులుగా మెంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి అన్నదాతలను అతలాకుతలం చేసింది.గత పక్షం రోజుల నుండి రైతన్నలు వరి పంటను కోసి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల సెంటర్కు తరలించి అరబోశారు.గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి రామడుగు మండలంలోని గుండి,గోపాలరావుపేట,వెదిర వెలిచాల రామడుగు, లక్ష్మీపూర్,తిరుమలపూర్ తో పాటు అన్ని గ్రామాలలో రైతులుకోసినవరి పంట ధాన్యం సెంటర్లలో ఆరబెదుతున్నారు.ఈ క్రమంలో మంగళవారం రాత్రి నుండి గురువారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి ఆరబోసిన వరి ధాన్యం కుప్పల కిందికి నీరు వచ్చి తడిచి ముద్దయ్యాయి.రామడుగు మండల కేంద్రానికి చెందిన ఉత్తం కనకయ్య అనే రైతు వరి ధాన్యం కుప్ప మొత్తం తడిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.తడిచిన వరి ధాన్యాన్ని మళ్లీ వేరే చోటికి ఎత్తిపోస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ధాన్యం కొనుగోలు ఆలస్యంగా తూకం వేయడంతో కొందరి రైతుల ధాన్యం రాశులు మొలకెత్తాయని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గుండి గ్రామానికి చెందిన మేడి శ్రీనివాస్ గౌడ్ అనే రైతు మాట్లాడుతూ పొలం కోతకు వచ్చిన దశలో వర్షపు నీరు వచ్చి నీటిలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలా రామడుగు మండలంలోని ఏ గ్రామంలో చూసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాల్సిన టార్పాలిన్ కవర్లు ఇవ్వడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆరుగాలం కష్టించిన తమ కష్టార్జితం ఒక్క రోజులోనే తుఫాన్ ప్రభావంతో తమ పంట పొలాలు వరి ధాన్యం కుప్పలు కన్నీటి పాలయ్యాయని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. భారీ వర్షానికి నేలకొరిగి నీటి పాలైన పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసి తమకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## రైతులను నిండా ముంచిన మెంథా తుఫాను

**అన్నదాతలకు ఎంత కష్టం ఎంత నష్టం**



**కోనరావుపేట: అక్టోబర్.30(ప్రజా జ్యోతి):** రైతన్నలకు తీవ్ర దుఖాన్ని మిగిల్చిన మెంథా తుఫాన్ కోనరావుపేట మండలంలోని పల్లిమక్త సుద్దాల నిమ్మపెల్లి వట్టిమల్ల గ్రామాలలో మెంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షం అన్నదాతలకు తీరాని నష్టం మిగిల్చింది చేతి కందిన పంట పూర్తిగా నీటిమట్టం కావడంతో రైతులు గుండెలు బాదుకుంటూ బోరున విలపిస్తున్నారు ఆరుగాలం కష్టపడి పండించిన పంట కండ్ల ముందే నీటిలో మునిగి కొట్టుకుపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు కోసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే వరదలో కొట్టుకుపోయి తీవ్ర దుఃఖాన్ని మిగిల్చింది ముందు చూస్తే నుయ్యి వెనుక చూస్తే గొయ్యి అన్న చందంగా మారింది ఎంతో శ్రమించి అప్పులు చేసి పండించిన వరి పంట ఆకస్మిక తుఫాను దాటికి పూర్తిగా దెబ్బతీయడం తీవ్ర నష్టాన్ని కలిగించిందని చేతికందిన పంట ఇలా నేలపాలవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు నెలల తరబడి కష్టపడి పెట్టుబడి పెట్టి పండించిన పంట మొత్తం ఒక్క రాత్రి వర్షానికే నాశనమైందని మా కష్టం అంతా వృధా అయ్యిందని రైతులు కన్నీటి పర్యంతం అవ్వడం పలువురి రైతుల హృదయాలను కలచివేసింది తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులను నష్టపరిహారం ఇప్పించే ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

## మంథని ఎంపీడీవో గా శ్రీజారెడ్డి



**మంథని, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** మంథని మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కంకనాల శ్రీజారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్ 1 ద్వారా సెలెక్ట్ అయి నూతన మంథని మండలంకు నియమించిబడిన శ్రీజరెడ్డి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా శ్రీజరెడ్డిమంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల అధికారులు, ఉద్యోగులు, మండల ప్రజల సహకారం తో మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## లయన్ చింతల కిషన్ పటేల్, ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

**మానవసేవయే మాధవసేవ లయన్ చింతల కిషన్ పటేల్**



**కరీంనగర్ టౌన్ అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి):** డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ లయన్ చింతల కిషన్ పటేల్, ఆధ్వర్యంలో గురువారం రోజున బొమ్మకల్ కృష్ణానగర్ డివిజన్ కు చెందిన జింక మల్లవ్వ, జింక శాంతవ్వ, లకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం జరిగినది బీదవారికి నేటి రోజు వరకు 200 మెంబర్స్ కి పైగా ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం జరిగినది మరియు వారికి పండ్లు బ్రెడ్ ఇవ్వడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జి ఎనివేరోమెంట్ క్లాత్ బ్యాగ్స్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ లయన్ చింతల కిషన్ పటేల్ ఎంజేఫ్, మరియు వారి కుటుంబ సభ్యులు ఆస్పత్రి డాక్టర్లు పాల్గొనడం జరిగింది.

## నేడు రోజున ముస్తాబాద్ పట్టణంలో 2 కె రన్

**-స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో**




**ముస్తాబాద్: అక్టోబర్ 30( ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ మండలం లోని యూత్ సభ్యులకు గ్రామాల యువతకు నమస్కారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల స్థానిక ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో 2 కె రన్ నిర్వహించ బడుతుంది అని తెలిపారు,కావున యువత, ప్రజలు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి సేవలను గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించాలని తెలిపారు.

## హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి పై కుట్ర

**కొందరు గిట్టని వారు చేసిన ప్రయత్నం**

**చట్ట ప్రకారం చెల్లని అధ్యక్ష ఎన్నిక**

**నవంబర్ 3న జనరల్ బాడీ సమావేశం**

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యతిపతి అరుణ్ కుమార్**



**జమ్మికుంట, అక్టోబర్30 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నిక జరిగినట్లు వెలువడిన ప్రకటన పూర్తిగా కుట్రపూరితమైనదని ఆ ఎన్నిక చట్ట ప్రకారం చెల్లదని హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యతిపతి అరుణ్ కుమార్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరుణ్ కుమార్ మాట్లాడుతూ తనపై కొంతమంది న్యాయవాదులు కుట్రపూరితంగా ఒక వర్గంగా ఏర్పడి బార్ అసోసియేషన్ కి వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు సృష్టించి న్యాయవాదులను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు తెలిపారు. ఇదే విషయంపై నవంబర్ 3న ఉదయం 11 గంటలకు బార్ అసోసియేషన్ హాల్లో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యుల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన ముఖ్య అంశాలు చర్చించినట్లు తెలిపారు.. గురువారం జనరల్ సెక్రటరీ ఎర్రొల్ల రమేష్ ద్వారా అధ్యక్షుని అనుమతి లేకుండా విడుదల చేసిన ప్రెస్ నోట్ పూర్తిగా చట్ట విరుద్ధమైనదని అన్నారు అధ్యక్షుని పదవిని అన్యాయంగా ప్రకటించిన చట్టపరంగా చెల్లదని, అనధికారికమూ పరిగణించబడుతుందని అన్నారు.. బార్ అసోసియేషన్ నియమావళి బై-లా ప్రకారం విరుద్ధమని, అసోసియేషన్ గౌరవాన్ని దెబ్బతీసే వాటిగా పరిగణించబడుతున్నందని అన్నారు. హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. తెలంగాణ బార్ అసోసియేషన్ బై%-%లాస్ నిబంధనలు 18, 19 ప్రకారం, జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించే అధికారం పూర్తిగా అధ్యక్షునికే ఉన్నదని, తగిన నోటీసు, అందించాలని దీనికి విరుద్ధంగా తీసుకున్న ఏ తీర్మానములు చట్టపరంగా చెల్లవని తెలిపారు.. దీనిపై సమావేశంలో పూర్తి సమాచారం తో ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులతో చర్చించి బార్ అసోసియేషన్ అభివృద్ధికి సభ్యుల సంక్షేమం కోసం తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా 2 రన్

**ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని మండల ప్రజలు విజయవంతం చేయాలి**

**ఎస్సై ఎన్. రవీందర్**




**ముత్తారం అక్టోబర్,30 (ప్రజా జ్యోతి) :**సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివాస్ కార్యక్రమం మండల పోలీస్ ఎస్సై ఎన్ రవీందర్ ఆధ్వర్యంలో 2కె రన్ నేడు ఉదయం 6 గంటలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఏక్తా దివాస్ కేశనపల్లి గ్రామం నుండి హరిపురం వరకు 2కె రన్ నిర్వహిస్తున్నట్లు మూత్తరం పోలీస్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని తెలిపారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**



**చొప్పదండి, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):** అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ గురువారం డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రతి ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. భారీ తుఫాను వల్ల కురిసిన వర్షాలతో పంటల మీద తీవ్ర ప్రభావం చూపిందని, ముఖ్యంగా కోతకు వచ్చిన వరి పంట పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. నేలమట్టమైన వరి పంటను కోసే పరిస్థితులు లేవని, పెట్టిన పెట్టుబడి వచ్చే అవకాశం లేదని చెప్పారు. పత్తి పంట సైతం ఏరే దశలో పూర్తిగా దెబ్బతిన్నదని, పత్తి చెట్టు నుండి పత్తి తీసే పరిస్థితి లేదని, మొక్కజొన్న పంట కూడా పూర్తిగా నేలమట్టం అయిందని పేర్కొన్నారు. తుఫాన్ వల్ల అకాల వర్షాలతో రైతులు పండించిన పంటలకు పెట్టుబడి రాక అప్పులలో కూరుకుపోయే పరిస్థితి ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని చెప్పారు. లేనియెడల రైతుల పక్షాన ఆందోళన చేస్తామని లక్ష్మీనారాయణ హెచ్చరించారు.

## మత సామరస్యంకు అతీతంగా శివాలయంలో అన్నప్రసాద వితరణ

**-అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ముస్లిం సోదరి అన్న ప్రసాద వితర**

**-అభినందించిన సేవా సమితి సభ్యులు**



**జమ్మికుంట,అక్టోబర్30 ( ప్రజాజ్యోతి ) :** మతాలు, కులాలు అంటూ రాజకీయ మాటల యుద్ధాలు రోజూ చూస్తేనే ఉన్నాం.. జనాన్ని కులాలుగా, మతాలుగా చీల్చి ఓట్ల రాజకీయాలు చేసే పార్టీలనూ చూస్తూనే ఉన్నాం.. జనం అంతా అలా ఉన్నారా అంటే అస్సలు లేరు.. మతాలు వేరయినా దేవుడు ఒక్కడే.. పూజించే విధానం వేరైనా ప్రార్థన ఒక్కటే.. ఎవరు తిన్నా ఆ అన్నమే.. ఎవరు తాగినా ఆ నీళ్లే.. మంచి మనసు ఉండాలి కానీ.. స్వీకరించే మనస్సులు చాలా ఉన్నాయని నిరూపించిన ఘటన జమ్మికుంట లో చోటు చేసుకుంది. జమ్మికుంట పట్టణంలోని బొమ్మలగుడి శివాలయంలో ముస్లిం కుటుంబానికి చెందిన మహమ్మద్ అబేదా భాను - ఉస్మాన్ ల కూతురు అస్మా 23 జన్మదినం సందర్భంగా అన్నపూర్ణ సేవ సమతి ఆధ్వర్యంలో నిర్వహించే అన్నప్రసాద వితరణ 200మందికి చేశారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ... తమ కూతురు అస్మా జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం 10మందికి అన్నదానం చేసేదని, అస్మా ప్రస్తుతం ఉన్నత చదువుల కోసం లండన్ లో చదువుతోందని ఆమె కోరిక మేరకు పేదలకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. దేవుడు అందరికీ వివిధ రూపాల్లో దర్శనం ఇస్తారని.. హిందూ ముస్లింలు అనే బేధం మనం ధరించే వేషానికే దుస్తులకు తప్ప.. మనసుకు కాదని.. అందరం ఒక్కటే.. అందరి దేవుడు ఒక్కడేనని.. శివుడు, అల్లా అయిన మనే చేసే పూజని బట్టి సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. అస్మా జన్మదినం సందర్భంగా 10లక్షల విలువ చేసే యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ ని 10మందికి చేపించినట్లు తెలిపారు.. కుల మతాలకు అతీతంగా పేద ప్రజలకు భోజనం ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటిన ముస్లిం కుటుంబం ను హాజరైన భక్తులు ఆశీర్వదించారు.. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ చేసిన భాను కుటుంబాన్ని అన్నపూర్ణ సేవా సమితి భక్తులు సభ్యులు భాను ని శాలువతో సత్కరించి, కులమతాలకు అతీతంగా అన్న ప్రసాద వితరణ చేసినందుకు గాను అభినందించారు. అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చిదురాల నిశాంత్ పుట్టినరోజు సందర్భంగా కృష్ణమూర్తి రాధిక కొమురవెల్లి వేదాన్ష్ పుట్టినరోజు సందర్భంగా స్వాతి - మురళీకృష్ణ, మహమ్మద్ అస్మా పుట్టినరోజు సందర్భంగా భాను - ఉస్మాన్ అన్న ప్రసాద వితరణ చేసినట్లు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తెలిపారు.



## తాటి చెట్టు పై నుండి పడి .గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**పరామర్శించిన .మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ తో పాటు పలువురు**



**కాల్వ (శ్రీరాంపూర్ అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)::** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన దేశిని రాజు గౌడ్ .వృత్తిరీత్యా గురువారం ఉదయం తాటి చెట్టు పై నుండి. ప్రమాదవశాత్తు. కిందపడ్డాడు. దీనితో నడుము కార్లు చేతులకు. తీవ్ర గాయాలయ్యాయి. గాయాల పాలైన బాధితున్ని. చికిత్స నిమిత్తం. మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం అందించిన డాక్టర్లు. మెరుగైన వైద్యం కోసం. పెద్దపల్లి ఆస్పత్రికి తరలించారు. బాధితున్ని. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య. మాజీ ఎంపీటీసీ పోచల సదానందం గౌడ్. మాజీ సర్పంచి మాదాసి సతీష్. పరామర్శించారు.

## రైతులను అన్నివిధాలా ఆదుకోవాలి

**-యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్**

**తంగళ్ళపల్లి అక్టోబర్ 30:(ప్రజా జ్యోతి):**తడిసినా దాన్యాన్ని కొంటామని హామీ ఇచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి మాట నిలబెట్టుకోవాలి అని రాజన్న సిరిసిల్ల జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ అన్నారు. తంగళ్లపల్లి మండలంలోని గోపాలరావు పల్లె గ్రామంలోని అలాగే వివిధ వరి దాన్యం



కొనుగోలు సెంటర్ లను పరిశీలించిన మిరాల భాస్కర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా అధికారులు పర్యవేక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, పూర్తిస్థాయిలో వారికి నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. వ్యవసాయ బావుల వద్దకు, గొర్ల ను మేపడానికి వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, వర్షాలు వచ్చేటప్పుడు ఎవరు బయటకు వెళ్లవద్దని, కరెంటు స్తంభాల వద్ద ఉండవద్దని కోరారు.

## నేడు ముస్తాబాద్ పట్టణంలో 2 కె రన్

**స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో**

**ముస్తాబాద్: అక్టోబర్ 30( ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ మండలం లోని యూత్ సభ్యులకు గ్రామాల యువతకు నమస్కారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల స్థానిక ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో 2 కె రన్ నిర్వహించ బడుతుంది అని తెలిపారు,కావున యువత, ప్రజలు, నాయకులు, అధిక




సంఖ్యలో పాల్గొని పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి సేవలను గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించాలని తెలిపారు,

## నీట మునిగిన లక్ష్మి హోమ్స్



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** బుధవారం కురిసిన భారీ వర్షానికి కొత్తపల్లి మండలం లోని మల్కాపూర్ లో లక్ష్మీ హోమ్స్ పూర్తిగా నీట మునిగాయి. లక్ష్మి హోమ్స్ ముందు రోడ్ చెరువును తలపించింది. అందులో నివాసం ఉంటున్న కుటుంబాలు గురువారం రోడ్ పై బైటాయించారు.సుడా ఛైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి పరిశీలించి వె ఇండ్లు,తాత్కాలికంగా నీటిని బయటకు పంపించారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## రైతన్న బతుకు ఆగం చేసిన మొంథా తుఫాన్

**-పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**-బిజెపి మండల అధ్యక్షుడు దంచనాల శ్రీనివాస్**

**సైదాపూర్,అక్టోబర్30 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సైదాపూర్ బిజెపి మండల అధ్యక్షుడు దంచనాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా మొంథా తుఫాన్ బీభత్సంతో చేతికందిన పంటలు వరి, పత్తి, మొక్కజొన్న నీటమునిగి వేల ఎకరాల్లో



నష్టపోయిన రైతులను పంటనష్టపరిహారం ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలని కోరారు.కొన్ని వర్షాలు కురిసిన ప్రతిసారి మండలంలోని గ్రామాలలో వంతెనలు లేక నీటి ప్రవహంతో రాకపోకలు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని త్వరితగతిన వంతెనలు నిర్మించి మండల ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన పోలంపల్లి స్థితిగతులు మారడం లేదు

**-కామ్రేడ్ బోయిని తిరుపతి సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి**

**తిమ్మాపూర్ అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద ఉధృతికి పొలంపెల్లి ఎస్సీ కాలనీ ఆనుకొని ఉన్నటువంటి లో లెవెల్ బ్రిడ్జి అడుగుభాగం పూర్తిగా కొట్టుకుపోయి ఇసుక ట్రాక్టర్ మధ్యలోనే దిగబడిపోయింది గతంలోనే వరదల వల్ల నాణ్యతలేని ఈ లో లేవల్ బ్రిడ్జి కొట్టుకపోవడం జరిగింది.గత కొన్ని సంవత్సరాలుగా వర్షాలు



రావడం వరదలు రావడం ఈ కల్వర్టు కొట్టుకుపోవడంఆర్ అండ్ బి అధికారులు మట్టి పోసి రోడ్డు చదును చేసి చేతులు దులుపుకొని మళ్లీ ఇటుపక్క చూడడం లేదు గతంలోనే సిపిఐ ఆధ్వర్యంలో బ్రిడ్జి కావాలని ధర్నాలు చేయడం జరిగింది . ప్రభుత్వాలు మారిన ఈ బ్రిడ్జి నిర్మాణం మాత్రం ముందుకు సాగడం లేదు దీనివల్ల మొగిలిపాలెం పోలంపల్లి రాకపోకలు బంద్ రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది పొద్దున పశువుల కాడికి వెళ్లాలన్న వ్యవసాయ పనులు చూడాలన్న ఆటంకం ఏర్పడుతుంది. అలాగే ఈ మార్గం మానకొండూర్ ముంజంపల్లి మన్నెంపెల్లి పోలంపల్లి బొమ్మనపల్లి హుస్నాబాద్ వరకు ప్రధాన రోడ్డు దీనివల్ల ఈన్ని గ్రామాల వాహనదారులకు ఈ యొక్క నాణ్యతలేని లో లేవల్ బ్రిడ్జి వల్ల గత కొన్ని సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నరు. ఎవ్వరు దీనిపైన పట్టింపు చేయడం లేదు కావున అధికారులు ప్రజా ప్రతినిధులు దీని పైన దృష్టి సారించి తప్పనిసరిగా పెద్ద బ్రిడ్జి నిర్మించాలని బోయిని తిరుపతి కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గొట్టిపర్తి సమ్మయ్య ఉప్పారపు సంపత్ రెడ్డి సంపత్ పడాల సది దోబ్బల రాజమల్లు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## అకాల వర్షాల నష్టం పై ప్రభుత్వం భాధ్యత వహించాలి

**తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

**తిమ్మాపూర్ అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి మాట్లాడుతూ మొంతా తుపాన్ వల్ల కురిసిన అకాల వర్షాలతో తీవ్రంగా జరిగిన నష్టం పై రాష్ట్ర ప్రభుత్వం భాధ్యత వహించాలని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి గురువారం నాటి ప్రకటన లో డిమాండ్ చేసారు.కోత కు వచ్చిన వరి పంట లు



పూర్తిగా నీట మునిగాయని అటువంటి వరి ధాన్యం చేతికి రాని పరిస్థితుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే కోసి కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా పోసిన ధాన్యం తూకం వేయకపోవడం తో తడిసిన ధాన్యాన్ని కూడా కోర్రీ లు లేకుండా కొనుగోలు చేయాలని కోరారు.కేవలం ప్రాథమిక అంచనాలు కాకుండా రైతువారిగా వివరాలు సేకరించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మొంతా తుపాన్ హెచ్చరికలున్నప్పటికి ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహరించడం వల్లనే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వర్షార్పణం అయిందని ఆరోపించారు. దీనికి ప్రభుత్వమే భాధ్యత వహించి అట్టి రైతులకు కూడా బేషరతుగా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేసారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమయ్యే వసతులను కల్పించకుండా అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహించడం పై కూడా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.వరి తో పాటుగా ఆరుతడి పంటలైటువంటి మొక్కజొన్న, వేరుశనగ ఇతరత్రా పంటలు వేసిన వారితో పాటుగా కూరగాయలు పంటలు నష్టపోయిన వారికి కూడా నష్టపరిహారం అందించాల్సిందేనని డిమాండ్ చేసారు. పంటలే కాకుండా పశు నష్టం, ఆస్తి నష్టం పై కూడా సమగ్ర విచారణ జరిపి భాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పూర్తి చొరవ తీసుకోవాలని కోరారు.భాధితుల పక్షాన అండగా బీజేపీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.తుపాన్ దాటికి నష్టపోయిన వారందరికీ న్యాయం జరిగేలా భాదితులను వెంటతీసుకొని శుక్రవారం స్థానిక తహసీల్దార్ ను కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు ప్రకటన లో తెలిపారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**-యువత రక్తదానం చేయడం అభినందనీయం-హుజరాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి**




**జమ్మికుంట, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో జమ్మికుంటకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. ఎసిపి మాధవి జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ పిలుపుమేరకు పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని యూత్ కాంగ్రెస్ నాయకులు పాతకాల ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం దేశ భద్రత కోసం ఎంతోమంది సైనికులు ఎండకు వానకు తడుస్తూ మంచును సైతం లెక్కచేయకుండా తమ ప్రాణాలను ఫణంగా పెట్టి దేశం కోసం అమరులైన పోలీస్ అమరవీరులకు మేము ఘన నివాళులు అర్పిస్తున్నామని ఆయన తెలిపారు. వారిని స్మరించుకుంటూ అమరవీల దినోత్సవం పురస్కరించుకొని తమ మిత్రబృందంతో కలిసి రక్తదాన శిబిరంలో భాగస్వామ్యం అవడం మా అదృష్టంగా భావిస్తున్నామని పాతకాల ప్రవీణ్ పేర్కొన్నారు. అనంతరం ఎసిపి మాధవి మాట్లాడుతూ, అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జమ్మికుంట ప్రాంతానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని వీరు పలువురికి ఆదర్శంగా నిలిచారని ఆమె పాతకాల ప్రవీణ్ బృందాన్ని అభినందించారు. భవిష్యత్తులో మీరు ఇలాంటి సేవలు మరిన్ని చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఏఎంసీ డైరెక్టర్ మానుపాటి సూర్య యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, జమ్మికుంట 15వ వార్డు అధ్యక్షులు మైస సురేష్, 20వ వార్డు అధ్యక్షులు దొడ్డే నవీన్, రాజకుమార్, షరీఫ్, ప్రశాంత్, శివకుమార్, శివ, రాజు, కిరణ్, సంతోష్, ఉమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులో ధాన్యం వెంటనే అన్ లోడ్ చేయాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్-మల్కపేట కొనుగోలు కేంద్రం తనిఖీ**

**-కొండాపూర్ లో లెవెల్ కల్వర్టుకు మరమ్మత్తు చేయాలి-వెంకట్రావుపేట చెరువు పరిశీలన**



**కొనరావుపేట: అక్టోబర్.30(ప్రజా జ్యోతి):** కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లులో అన్ లోడ్ చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కోనరావుపేట మండలం మల్కపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వడ్ల కుప్పలు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు అందుబాటులో ఉండాలని, అన్ని వసతులు కల్పించాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్ తో స్వయంగా ఫోన్లో మాట్లాడి కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని ఆపకుండా వెంటనే అన్ లోడ్ చేయాలని సూచించారు.కొండాపూర్ గ్రామ శివారులో గల లో లెవెల్ కల్వర్టుకు మరమ్మత్తు చేసి రాకపోకలు పునరుద్ధరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వర్షానికి పెంటివాగు ప్రవహించి కొండాపూర్ లో లెవెల్ కల్వర్టు దెబ్బతినగా, గురువారం ఇంచార్జి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కల్వర్టుకు పక్కాగా మరమ్మత్తులు పూర్తి చేసి ఇబ్బందులు తొలగించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. **వెంకట్రావుపేటచెరువుపరిశీలన:**వెంకట్రావుపేటలోని ఘట్ చెరువు లీకేజీ కాగా, రోడ్డు నుంచి ఇంచార్జి కలెక్టర్ అధికారులతో కలిసి కాలినడకన వెళ్లి పరిశీలించారు. చెరువు సామర్థ్యం, పరివాహక ప్రాంతం ఇతర వివరాలు నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రవహిస్తున్న వరద కాలువను దాటి చెరువు కట్ట మీదికి వెళ్లి పరిశీలించారు. కట్టకు ప్రమాదం లేకుండా స్లూయిజ్ గేట్లు, మత్తడి ద్వారా వరద ప్రవాహాన్ని కింద ఉన్న కేశవరావు చెరువుకు పంపిస్తున్నట్లు అధికారులు ఇంచార్జి కలెక్టర్ కు వివరించారు. నీటి సామర్థ్యం తగ్గిన తర్వాత పూర్తి స్థాయిలో లీకేజీ కి మరమ్మత్తులు చేపట్టాలని నీటి పారుదల శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.ఇందులో జిల్లా నీటిపారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్,ఆర్బి ఈఈ నరసింహ చారి, జిల్లా పౌరసరఫరాల అధికారి చంద్ర ప్రకాష్, ఆర్బి డీఈ శాంతయ్య, నీటి పారుదల శాఖ డీఈ క్రాంతి కుమార్, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో చిల్డ్రన్స్ పార్క్ జిమ్ ప్రారంభించిన సిపి

**-లక్ష యాభై వేల నిధుల మంజూరు -కరీంనగర్ సిపి గౌస్ ఆలం**



**జమ్మికుంట, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన చిల్డ్రన్ పార్క్ జిమ్ గురువారం రాత్రి కరీంనగర్ సిపి గౌస్ ఆలం హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తో కలిసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఒక లక్ష 50 వేల రూపాయలను కరీంనగర్ సిపి నిధుల నుండి జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో జిమ్, చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ పనితీరు అద్భుతమైనదని అన్నారు. పోలీస్ స్టేషన్ లో రివ్యూ చేయడం కోసం వచ్చినట్లు ఆయన తెలిపారు. జిమ్ పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అలాగే స్టేషన్ కి వచ్చి పిల్లలు ఈ పార్కును ఉపయోగించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు ఎం నాగరాజు, సతీష్ పోలీసులు పాల్గొన్నారు

# అమ్మ హస్పిటల్ లో ఎండోక్రైనాలజీస్ట్ వైద్య సేవలు

**భారీ వర్షాలలో సైతం గుండె సంబంధిత వైద్య సేవలు**



**జమ్మికుంట,అక్టోబర్30 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని అమ్మ హాస్పిటల్ లో ఎండోక్రైనాలజీస్ట్ వైద్య సేవలు గెలిచాడులో అందిస్తున్నట్లు హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి తెలిపారు.. ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోనే మొట్టమొదటిసారిగా ఎండోక్రైనాలజీస్ట్ షుగర్, థైరాయిడ్, హార్మోన్స్ సమస్యలకి వైద్య చికిత్స అందించనున్నట్లు తెలిపారు. కరీంనగర్, హనుమకొండ, హైదరాబాద్ లాటి సూదురు ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా ఉస్మానియా హైదరాబాద్ డాక్టర్స్ చేత తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలుఈవైద్య సౌకర్యాన్ని సద్వినియోగపర్చుకోవాల్సిందిగా కోరారు. దీనితో పాటు గత కొన్ని నెలలుగా అమ్మ హాస్పిటల్ లో గుండె వైద్య నిపుణులు డాక్టర్ భగీరాత్ చే ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని విధులలో భాగంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలలో కూడా విధులకు బోట్ సహాయంతో హనుమకొండ పట్టణం లో ప్రయాణించి ప్రజల వైద్యం కోసం అందుబాటులో ఉంటున్నారని తెలిపారు.

# అన్నదమ్ముల మధ్య గొడవ తోపులాట లో తమ్ముడు మృతి



**జమ్మికుంట, అక్టోబర్30( ప్రజాజ్యోతి ):**అన్నదమ్ముల మధ్య జరిగిన గొడవలో తమ్ముడు మృతి చెందిన సంఘటన వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుకాసి నరేష్(35) అనే వ్యక్తి మద్యానికి బానిసై ఈనెల 28న అతని అన్న అయిన సుకాసి సురేష్ కి ఫోన్ చేసి విపరీతంగా తిట్టాడని దీంతో సురేష్, నరేష్ వద్దకు వచ్చి ఎందుకు తిడుతున్నావని నెట్టి వేయగా నరేష్ బండపై పడడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీనితో గమనించిన స్థానికులు 108 కి సమాచారం ఇవ్వగా జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుండి వరంగల్ లోని ఎంజీఎంకి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించాడు. నరేష్ కు వివాహమై ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మద్యానికి బానిసై భార్యతో గొడవ పెట్టుకోవడం వల్ల గత కొంతకాలంగా భార్య కూడా నరేష్ కు దూరంగా ఉంటుంది. నరేష్ తండ్రి రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

# రన్ ఫర్ యూనిటీకి ఆహ్వానం

**జాతీయ సమైక్యతకు ప్రతీకగా "2కె రన్"**

**వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్**

**వేములవాడజి**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు నేడు శుక్రవారంసర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్-2025 లో భాగంగా "రన్ ఫర్ యూనిటీ" 2కె రన్ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణ పోలీస్ వారి ఆధ్వర్యంలో నేడు ఉదయం 7 గంటలకు పట్టణంలోని మల్లారం చౌరస్తా వద్ద ప్రారంభమవుతుందని వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వీరప్రసాద్ మాట్లాడుతూ "ఈ కార్యక్రమం జాతీయ ఐక్యతకు ప్రతీక. ఈ నేపథ్యంలో పట్టణంలోని క్రీడాకారులు,యువతీ యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**హాస్పిటల్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు**


**లలిత దంత వైద్యశాల డాక్టర్ ఏ శ్రీకాంత్ రాజు**



**జమ్మికుంట, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట పట్టణంలోని శ్రీ లలితా దంత వైద్యశాలలో నవంబర్1న శనివారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి డాక్టర్ ఏ శ్రీకాంత్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. లలితా దంత వైద్యశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం ఉచిత దళిత వైద్యశాల ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని పట్టణ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. తమ మాతృమూర్తి లలిత దేవి పేరుమీద స్థాపించిన ఈ ఆసుపత్రి ప్రజల ఆశీర్వాదంతో 25 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి అయిన సందర్భంగా శనివారం రోజున ఉచిత కన్సల్టెన్సీ తో పాటు ఉచిత వైద్యం అందించి మందులు కూడా అందిస్తామని డాక్టర్ శ్రీకాంత్ రాజు తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని వినియోగించుకోవాలని తెలిపారు. కొండూరు కాంప్లెక్స్ సంతోషిమాత గుడికి ఎదురుగా ఆసుపత్రి లో ఉచిత దంత వైద్య సేవ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# రేపు రన్ ఫర్ యూనిటీ

ప్రజాజ్యోతి అక్టోబర్ 30, ( వీర్నపల్లి):జిల్లా ఎస్పీ మహేశ్ బీ గీతే ఆదేశాల మేరకు రేపు వీర్నపల్లి మండల కేంద్ర రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాలు ఎస్ఐ లక్ష్మణ్ వరకు. ఉదయం 7 గంటలకు బస్టాండ్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు తిరిగి పోలీస్ స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు ఈ రన్నింగ్ కొనసాగుతుంది. రెండు కిలో మీటర్ల మేర సాగే ఈ రన్నింగ్‌లో యువత పాల్గొని విజయవంతం చేసేందుకు ఎస్ఐ పిలుపునిచ్చారు.




# తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**– రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి**

**– బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జాగిరి కిరణ్ గౌడ్**

కొనరావుపేట: అక్టోబర్.30(ప్రజా జ్యోతి) :తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు జాగిరి కిరణ్ గౌడ్ అన్నారు.గురువారం మండలంలోని నిమ్మ పెల్లి వెంకటరావుపేట పల్లిమక్త గ్రామాలలో కొనుగోలు కేంద్రాల లో మెంథా తుఫాన్ తో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆరుగాళ్లు శ్రమించిన రైతుకు తుఫానుతో తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతుకు నష్ట పరిహారం అందించాలని తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# వర్షానికి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత..**

జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్30,ప్రజాజ్యోతి: జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత తెలిపారు.రాయికల్ మండలం లోని అల్లీపూర్, సింగారావుపేట లో గల ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి గ్రామంలోని ఐకేపీ, ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులకు సమస్యలు తలెత్తకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే తేమ శాతం పరిశీలించిన తర్వాతే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, డిఎం సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్,జగిత్యాల రూరల్ ఎమ్మార్వో వరదన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన పాషా

మెట్ పల్లి, అక్టోబర్ 30, ప్రజా జ్యోతి :తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్దిన్ పాషా మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం సాయంత్రం పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ పాషా కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# డిసెంబర్ చివరి వరకు పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), అక్టోబర్-30:- పెద్దపెల్లి జిల్లాలో చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులు డిసెంబర్ చివరి వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల అభివృద్ధి పనులను ఎస్.ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాల ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో స్పష్టమైన మార్పు కనిపించే దిశగా అభివృద్ధి పనులు జరగాలని, జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన నూతన తహసిల్దార్ కార్యాలయం ల నిర్మాణ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, డిసెంబర్ చివరి వరకు తహసిల్దార్ భవనాలు అందుబాటులోకి రావాలని, అవసరమైన మేర నిధులను నేరుగా అందిస్తామని, అనవసరంగా పనులు ఆలస్యం చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈ.ఈ. పి. ఆర్.గిరీష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ పటేల్ జన్మదిన వేడుకలు

మెట్ పల్లి, అక్టోబర్ 30, ప్రజా జ్యోతి: టీయూడబ్ల్యూజే(ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ జన్మదిన వేడుక గురువారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను సురేష్ తో కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ 'గౌరవ సలహాదారులు దాసం కిషన్ ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ సమీయోద్దీన్, ఐ జే యు జగిత్యాల జిల్లా ఈసీ మెంబర్ షేక్ సాజిత్, కార్యవర్గ సభ్యులు ఓంకార్ శ్రీనివాస్, పొనగని మహేందర్, పింజారి శివ కుమార్,ఎస్పీ .రమణ, యానం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్**




జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్30,(ప్రజాజ్యోతి): జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో గృహనిర్మాణ శాఖ, మున్సిపల్, ఎంపిడివో అధికారులు, సంబంధిత అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అదనపు కలెక్టర్ రాజా గౌడ్ సమీక్షించారు.సమీక్షలో గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వివరాలను, సమస్యలను అదనపు కలెక్టర్ కు అధికారులు వివరించారు.ఇప్పటివరకు జిల్లాలో మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లు మార్కౌట్, బేస్మెంట్, గోడల,స్లాబ్ దశకు వరకు వచ్చిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంపనులుప్రారంభం చేయని ఇండ్లను వెంటనే పనులు ప్రారంభించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ కమిటీలను సమన్వయం చేసుకుంటూ పనులు తొందరగా పూర్తి చేయాలని కోరారు.ప్రొసిడింగ్ ఇచ్చిన ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభించకపోతే రెండు, మూడు సార్లు నోటీసులు ఇచ్చి ఇతర అర్హులైన లబ్దిదారులనుఎంపికచేయాలనీ ఆదేశించారు, బిల్లుల్లో జాప్యం, ఇతర సమస్యలుంటేపంచాయతీ కార్యదర్శుల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు.నిరుపేదలైన లబ్ధిదారులకు మెప్మా, సెర్ప్ ద్వారా మహిళా సంఘాల రుణాలు ఇప్పించి నిర్మాణం పనులు ప్రారంభించేలా చర్యలుతీసుకోవాలని అధికారులనుఆదేశించారు.ఈ సమావేశంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, హౌసింగ్ పిడి ప్రసాద్, హౌసింగ్ డి ఈ భాస్కర్, ఎంపిడివో లు, ఎంపివో లు, క్లస్టర్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

మెట్ పల్లి, అక్టోబర్ 30, ప్రజా జ్యోతి: టీయూడబ్ల్యూజే(ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ జన్మదిన వేడుకలు గురువారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్దీన్ పాషా, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ %ూ% చైర్మన్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సురేష్ తో కేక్ కట్ చేయించి. ఘనంగా సన్మానించారు.



# వ్యవస్థీకృత నేర ముఠా అరెస్ట్


**- దొంగసొత్తు కొనుగోలు చేసిన గోల్డ్‌స్మిత్‌తో సహా నలుగురు నిందితుల అరెస్ట్**

**- నలుగురు నిందితుల వివిధ ప్రాంతాల వ్యక్తులు అరెస్టు**

**-ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముఠాను పట్టుకున్న పట్టణ సీఐ, ఎస్ఐ అభినందించిన జిల్లా ఎస్పీ, డిఎస్పి రాములు**




**మెట్ పల్లి, అక్టోబర్30, ప్రజా జ్యోతి:**
మెట్‌పల్లి, కోరుట్ల, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, మెదక్ జిల్లాల్లో వరుస గృహ దేవాలయ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యవస్థీకృత నేర ముఠాను మెట్‌పల్లి పోలీసులు ఛేదించారు.కీలక నిందితుడు గోల్డ్‌స్మిత్ ఈ ముఠాకు చట్టవిరుద్ధంగా సహకరించి, దొంగిలించిన బంగారు, వెండి సొత్తును కొనుగోలు చేస్తున్న స్థానిక గోల్డ్‌స్మిత్ తునికి వెంకట చారి తో సహా మొత్తం నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ. 20,000/- నగదు, 15 గ్రాముల వెండి వస్తువులు, 4 మొబైల్ ఫోన్లు మరియు దొంగతనాలకు ఉపయోగించిన పరికరాలు (గడ్డపార, స్క్రూడ్రైవర్, కటింగ్ ప్లేయర్, మంకీ క్యాప్, గ్లౌజులు) స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్‌తో మెట్‌పల్లి, కోరుట్ల, మల్లాపూర్, కమ్మర్‌పల్లి పరిసర ప్రాంతాల్లోని 11కి పైగా గృహ దొంగతనం, దేవాలయ దొంగతనం కేసులు పరిష్కారమయ్యే అవకాశం ఉంది అనే అనుమానంతో ముఠా సభ్యుల వివరాలు ఒల్లేపు కాశిరాం (38), చైతన్యనగర్, మెట్‌పల్లి (ప్రధాన నిందితుడు, దండుగుల ఎల్లయ్య అలియాస్ ఎల్లప్పా (39), అమీర్‌పేట్, హైదరాబాద్,బోదాసు సాయిలు (43), తాకోలె, బాన్సువాడ,తునికి వెంకట చారి (40), గజులపేట, మెట్‌పల్లి (దొంగసొత్తు కొనుగోలుదారుడు).ప్రధాన నిందితుడు ఒల్లేపు కాశిరాం పగటిపూట కూలీ పని మాటున తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, మిగిలిన ముఠా సభ్యులకు సమాచారం ఇచ్చేవాడు. దొంగతనం రాత్రి సమయాల్లో ముఖాలకు మాస్కులు/మంకీ క్యాప్‌లు, చేతులకు గ్లౌజులు ధరించి, (పోలీస్ వారికి ఎలాంటి అదరాలు దొరకకుండా) దొంగతనాలకు ఉపయోగించే పరికరాలతో తాళాలు, బీరువాలు పగలగొట్టి దొంగిలించే దొంగిలించిన బంగారం, వెండి వస్తువులను మార్కెట్ ధర కంటే తక్కువకు కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్న స్థానిక గోల్డ్‌స్మిత్ తునికి వెంకట చారి ద్వారా వెంటనే నగదుగా మార్చుకునేవారు. వెంకట చారి తరచూ ఈ ముఠాను నేరాలకు ప్రోత్సహించేవాడు., ప్రధాన నిందితులైన కాశిరాం మరియు ఎల్లయ్య గతంలో కూడా అనేక దొంగతనాలు చేసి ఒల్లేపు కాశిరాంనిజామాబాద్ జిల్లా బాన్సువాడకు చెందిన 40 ఏళ్ల వయస్సు గల కాశిరాం, మెట్‌పల్లిలో 15 ఏళ్లుగా నివసిస్తున్నాడు. కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న అతను, కుటుంబ ఖర్చులకు డబ్బు సరిపోకపోవడంతో 2013లో తొలిసారి దొంగతనానికి పాల్పడ్డాడు. 22 దొంగతనాలు చేసి, పలుమార్లు జైలు శిక్ష అనుభవించాడు. ఉదయం తాళం వేసిన ఇళ్లను గుర్తించి, రాత్రి మాస్క్, గ్లౌజులతో తాళాలు, బీరువాలు పగలగొట్టి దొంగతనాలు చేసేవాడు. దొంగ సొత్తును తునికి వెంకట చారికి విక్రయించేవాడు దండుగుల ఎల్లయ్య, ఎల్లప్పాబాన్సువాడ మండలానికి చెందిన ఎల్లయ్య, 40 ఏళ్ల వయస్సులో, 2012లో మొదటి దొంగతనానికి పాల్పడి 26 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. కాశిరాం బావమర్దిగా అతనితో కలిసి అనేక దొంగతనాలు చేశాడు. రాత్రి సమయంలో స్క్రూడ్రైవర్, మాస్క్, గ్లౌజులతో తాళాలు, బీరువాలు పగలగొట్టి దొంగతనాలు చేసేవాడు. ముఠాలో కీలక పాత్ర పోషిస్తూ, దొంగ సొత్తు విక్రయానికి సహకరించేవాడు. బోదాసు సాయిలుబాన్సువాడకు చెందిన సాయిలు, కుటుంబ అవసరాల కోసం డబ్బు సంపాదించాలనే ఆలోచనతో కాశిరాం, ఎల్లయ్య పరిచయంతో ముఠాలో చేరాడు. రాత్రి సమయంలో మాస్క్, గ్లౌజులతో తాళాలు, బీరువాలు పగలగొట్టి బంగారం, వెండి, నగదు దొంగిలించేవాడు. దొంగ సొత్తును తునికి వెంకట చారికి విక్రయించి, వచ్చిన డబ్బును ముఠా సభ్యులతో పంచుకునేవాడు. తునికి వెంకట చారిమెట్‌పల్లి గాజులపెట్‌కు చెందిన గోల్డ్‌స్మిత్ వెంకట చారి, వ్యసనాల వల్ల అప్పుల్లో పడి, ముఠా సభ్యులతో కలిసి దొంగ సొత్తును మార్కెట్ ధర కంటే తక్కువకు కొనుగోలు చేయడం ప్రారంభించాడు. ముఠాను ప్రోత్సహిస్తూ, తరచూ ఫోన్ ద్వారా సంప్రదించి, దొంగతనం జరిగిన తర్వాత వస్తువులను నగదు రూపంలో కొనుగోలు చేసేవాడు. అప్పుడప్పుడు ఆన్లైన్ ద్వారా కూడా చెల్లింపులు చేసేవాడు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రాములు పర్యవేక్షణలో, సీఐ వి. అనిల్ కుమార్ నేతృత్వంలో, ఎస్సై పి. కిరణ్, తన సిబ్బంది కానిస్టేబుళ్లు కిరణ్, విశాల, ప్రణయ్‌లతో కూడిన ప్రత్యేక బృందం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ముఠాను అతి తక్కువ సమయంలో ఛేదించింది. జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఈ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. దొంగ సొత్తును తెలిసి లేదా తెలియక కొనుగోలు చేయడం కూడా నేరమే. దొంగ సొత్తును స్వీకరించినా చట్టపరమైన చర్యలు తప్పవు. దయచేసి చట్టబద్ధమైన మార్గాల్లో మాత్రమే లావాదేవీలు జరపండి. ప్రజలు ఎవరైనా తమ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పట్టణ పోలీసులు ప్రకటనల ద్వారా తెలియపరిచారు.



## సీనియర్ జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన టి.ఆర్.పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 30:**గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లె గ్రామంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్,తల్లి,తండ్రి ఎడ్ల సరోజన,సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసి వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాజ్యాధి కార పార్టీ జిల్లా అధ్యక్షులు రవి పటేల్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు వారి వెంట టీ.ఆర్.పి నాయకులు వున్నారు



## కోటగుళ్ల శిల్ప సంపద అద్భుతం

**భూపాలపల్లి ఆర్డీవో రవి**

**గణపేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 30:** కాకతీయులు నిర్మించిన కోట గుళ్ళు శిల్ప సంపద ఎంతో అద్భుతమని భూపాలపల్లి ఆర్డీవో రవి అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిసారి ఆలయాన్ని సందర్శించడం జరిగిందని కోటగుళ్ళ ఆలయం రామప్పను పోలిన విధంగా ఉందన్నారు. మరోసారి ఆలయాన్ని సందర్శిస్తానని ఈ సందర్భంగా అన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి తదితరులు న్నారు.



## అశోక్, రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన

**మాజీ జెడ్పిటిసి పంతులు నాయక్.**




**పర్వతగిరి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలంలోని గోపనపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ సూర అశోక్, మాజీ ఎంపీటీసీ సూర రమేష్ తండ్రి సూర మల్లయ్య ఇటీవల మృతి చెందారు. వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను మాజీజెడ్పీటీసీ లునావత్ పంతులు నాయక్, మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కర్నీళ్ళ మోహన్ రావు, మాజీ సర్పంచ్ పంజా మహేష్, బి ఆర్ ఎస్ యూత్ నాయకులు, ఇస్లావత్ హరీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మొంతా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంటలను పరిశీలించిన అధికారులు

**రైతులకు పలు సూచనలు**

**కొడకండ్ల, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :**
మొంతా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో కొడకండ్ల మండల పరిధిలో నీట మునిగిన పంట పొలాలను పాలకుర్తి వ్యవసాయ సహాయ సంచాలకుడు ఎ. పరుషరాం ఆధ్వర్యంలో, మండల వ్యవసాయ అధికారి కె. విజయ్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు నవ్య, సరిత, ప్రియాంక తదితరులు మొండ్రాయి, రామవరం, కొడకండ్ల, రంగాపురం, నర్సింగాపురం గ్రామాలను సందర్శించి సుమారు 390 ఎకరాల మేర పంట నష్టం సంభవించినట్లు అంచనా వేశారు. అధికారులు రైతులతో పరస్పర చర్చలు నిర్వహించి, పొలాల్లో మునిగిపోయిన, నేలకు ఒరిగిపోయిన పంటల పరిస్థితిని పరిశీలించారు. పంటల ప్రస్తుత దశను దృష్టిలో ఉంచుకుని రైతులు తీసుకోవలసిన చర్యలపై విస్తృతంగా సూచనలు అందించారు. నిలబడిన పొలాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు.పంట పొలాలు దశను బట్టి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిచికారి చేయాల్సిన మందులు, నీటి నిర్వహణ, తదితర అంశాలపై రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అవసరమైతే మళ్లీ వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి వ్యవసాయ సహాయ సంచాలకుడు ఎ. పరుషరాం, మండల వ్యవసాయ అధికారి కె. విజయ్ రెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారులు నవ్య, సరిత, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.